క్లుప్తంగా

ముందస్తు దీపావళి



బొంరాస్‌పేట: ఏర్పుమళ్ల పాఠశాలలో దీపావళి సంబరాలు

బొంరాస్‌పేట: మండల పరిధిలోని ఏర్పుమళ్లలో ముందస్తుగా దీపావళి పండుగ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాలలో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రమిదలు వెలిగించారు. తరగతి గదుల్లో దీపావళి అని రాసి ప్రమిదలు ఉంచి పూజించారు. అనంతరం హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి మాట్లాడారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

పుస్తకాలు వచ్చేశాయి!



ఎమ్మార్సీకి చేరిన పుస్తకాలు

బషీరాబాద్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పార్ట్–2కింద శనివారం 15,575 పుస్తకాలు వచ్చాయి. అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 2వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు సైన్స్, సోషల్, మ్యాథ్స్ పుస్తకాలను ప్రభుత్వం సరఫరా చేసింది. అయితే పార్ట్–2 కింద లాంగ్వేజ్ పుస్తకాలు మాత్రం రాలేదని కార్యాలయ అధికారి ఒకరు తెలిపారు.

పశువులకు టీకాలు వేయించాలి

మండల పశు వైద్యాధికారి గీత



టీకా వేస్తున్న గీత తదితరులు

మోమిన్‌పేట: రైతులు పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి గీత పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఏన్కతల, మోమిన్‌పేటలో ఉచితంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రెండు బృందాలుగా ఏర్పడి పశువులకు వేస్తున్నారన్నారు. ప్రభుత్వం పశువులకు ఉచితంగా సంవత్సరంలో రెండు సార్లు, ప్రతి ఆరు నెలలకోసారి టీకాలు వేస్తారని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మండలంలోని మోమిన్‌పేట, ఏన్కతల గ్రామాలలో 333 పశువులకు టీకాలు వేసినట్లు ఆమె వివరించారు.

ఇతర మతస్తులకు అవకాశం కల్పించొద్దు



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

బొంరాస్‌పేట: బీసీ రిజర్వేషన్లలో సమన్యాయం పాటిస్తూ, ఇతర మతస్తులకు అవకాశం కల్పించొద్దని కోరుతూ బీజేపీ నాయకులు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూనే, ఇతర మతస్తులకు రిజర్వేషన్లలో అవకాశం కల్పించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో బాబయ్యానాయుడు, జగదీశ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

దారూరు సర్కిల్ సీఐ రఘురామ్



మాట్లాడుతున్న సీఐ రఘురామ్

ధారూరు: ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లు దుకాణాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సీఐ రఘురామ్ సూచించారు. ధారూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కల్లు దుకాణదారులతో ఆయన మాట్లాడారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు గుర్తించొచ్చని పేర్కొన్నారు. దుకాణాల్లో దాడులు, దోపిడీలు సంభవించినప్పుడు నేరస్తులను సులువుగా పట్టుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు రాఘవేందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం



బంట్వారం: మండల పరిషత్ కార్యాలయానికి తాళం వేసి ఐక్యవేదిక నాయకుల నిరసన



దోమ: ధర్నా నిర్వహిస్తున్న బీసీ సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు



అనంతగిరి: కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ జేఏసీ నాయకులు



మోమిన్‌పేట: ధర్నా చేస్తున్న బీసీ నాయకులు



బొంరాస్‌పేట: తుంకిమెట్ల వద్ద జాతీయ రహదారిపై బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు



దౌల్తాబాద్: బాలంపేటలో దుకాణసముదాయాలు మూసివేసి మద్దతు తెలిపిన వ్యాపారస్తులు



పూడూరు: మన్నేగూడ చౌరస్తాలో ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ సంఘాల నాయకులు



తాండూరు: కురువ సంఘం నాయకుడిని రోడ్డుపై నుంచి తీసుకెళుతున్న పోలీసులు



కుల్కచర్ల: ప్రధాన చౌరస్తాలో బైఠాయించి ధర్నా నిర్వహిస్తున్న బీసీ సంఘాల నేతలు



పరిగి: ర్యాలీలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



వికారాబాద్‌లో బీసీ సంఘం నాయకుల ర్యాలీ



బషీరాబాద్: అంబేడ్కర్ విగ్రహం వద్ద బీసీ నాయకుల నిరసన

స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ అమలు కోసం బీసీ సంఘాలు, జేఏసీ తలపెట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. శనివారం నిర్వహించిన బంద్‌కు వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్‌లోని ఆయా పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నేతలు మద్దతు తెలిపారు. రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ జాతీయ రహదారులపై నిరసన వ్యక్తం చేశారు. అన్ని విద్య, ప్రభుత్వ రంగ సంస్థలు బంద్ పాటించాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కెబినెట్‌లో ఆమోదించిన బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం అమలు చేసి తీరాల్సిందేనని వారు డిమాండ్ చేశారు.



యాలాల: ఎమ్మార్సీ కార్యాలయాన్ని మూసివేయిస్తున్న నేతలు



మర్పల్లి: బీసీ బంద్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా



వికారాబాద్‌లో బీసీ జేఏసీ నాయకుల బైక్‌ర్యాలీ



ధారూరు: తాండూర్–హైదరాబాద్ ప్రధాన రోడ్డుపై ధర్నా చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు



అనంతగిరి: మూసివేసిన దుకాణాలు



దుద్యాల్: జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చట్టాలపై అవగాహన అవసరం

కొడంగల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి రాములు



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి రాములు

దుద్యాల్: చట్టలపై ప్రతిఒక్కరికి అవగాహన అవసరమని కొడంగల్ మెజిస్ట్రేట్ కోర్ట్ న్యాయమూర్తి రాములు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చెట్టుపల్లి తండా కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు చట్టలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చట్టం ఎవరి చుట్టం కాదని, చట్టం ముందు అందరు సమానులేనన్నారు. కాబట్టి విద్యార్థి దశ నుంచే చట్టల గురించి తెలుసుకోవాలని వివరించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు నిద్రిస్తున్న డార్మెట్రీ గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, దుద్యాల్ ఎస్‌ఐ యాదగిరి, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బస్వరాజ్, నాయవాదులు కృష్ణయ్య, రమేశ్, పాఠశాల ప్రత్యేక అధికారి రాధిక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆంజనేయస్వామికి పూజలు



సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న భక్తులు

కొడంగల్ రూరల్: పట్టణ శివారులోని పడమటి ఆంజనేయస్వామికి శనివారం దేవస్థాన కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతీవారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 108వ శనివారాన్ని పురస్కరించుకొని 108పర్యాయాలు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారన్నారు. అంతకుముందు ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం, చందన లేపనం, విశేష అలంకరణ, అష్టోత్తర శతనామావళి, ధూపం, దీప నైవేద్యం సమర్పిస్తూ మహా మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

నేడు కొడంగల్‌లో బైక్ ర్యాలీ



మాట్లాడుతున్న కేడీపీ జేఏసీ నాయకులు

కొడంగల్: కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ (కేడీపీ జేఏసీ) ఆదివారం ఉదయం 9 గంటలకు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ కొత్రికె లక్ష్మీనారాయణ గుప్తా, కో కన్వీనర్లు గంటి సురేశ్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, పవన్‌కుమార్ లాహోటీ, ఉడిమేశ్వరం మధు, భీంరాజు, శ్రీనివాసులు, రమేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొడంగల్ బచావో నినాదంతో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు, ఉద్యోగులు, విద్యావంతులు, విద్యార్థులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బాలాజీనగర్‌లోని మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పట్టణ పురవీధుల గుండా వినాయక చౌరస్తా మీదుగా అంబేడ్కర్ చౌరస్తా వరకు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. మెడికల్ కళాశాలను అప్పాయిపల్లి గ్రామంలో, గురుకులాలను మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్‌లో నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నందారం రాజు, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



నోటుపుస్తకాలు, దుప్పట్లు అందిస్తున్న దాత కొత్తకాపు నర్సింహారెడ్డి, స్థానిక నాయకులు

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే పేద విద్యార్థులకు దాతలు అందించే సహకారం మరువలేనిదని హెచ్‌ఎం నీరజ అన్నారు. మండలంలోని ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం గ్రామానికి చెందిన రిటైర్డు ఉద్యోగి, దాత కొత్తకాపు నర్సింహారెడ్డి విద్యార్థులకు నోటుపుస్తకాలు, స్టేషనరీ, టిఫిన్ బాక్సులు, దుప్పట్లు స్థానిక నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులను ప్రోత్సహించేందుకు గ్రామంలోని దాతలు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించటం అభినందనీయమన్నారు. దాతలు అందించే సహకారం విద్యార్థులు ఎప్పటికీ మరిచిపోలేరన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, విజయ్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రమోద్, కృష్ణగౌడ్, స్వాతి, అరుణ, అనంతయ్య, వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దాడికి యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

దౌల్తాబాద్: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీజేఐపై దాడివెనుక ఉన్న శక్తులను గుర్తించి సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజి, వెంకట్, భీమేష్, భీమప్ప, శ్రీకాంత్, సాయిచందు, వెంకటేష్ పాల్గొన్నారు.

స్లాట్ బుక్ చేసుకోవాలి

అనంతగిరి: పత్తి పండించిన రైతులు సీసీఐకు మద్దతు ధరకు అమ్మాలంటే కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రసన్నలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుక్ అయిన తేదీకి, మిల్లుకు పత్తిని తీసుకురావాలని సూచించారు. ఫోన్ నంబర్ యాక్టివేషన్ లేని వారు అప్‌డేట్ చేసుకోవాలని, దీని కోసం సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్, బీజేపీలే

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు మంజుల

మొయినాబాద్: రాష్ట్రంలో బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్, బీజేపీ లేనని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు ముదిగొండ మంజులరవియాదవ్ ఆరోపించారు. శనివారం మున్సిపాలిటీలోని హిమాయత్‌నగర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి వాటిని అమలు చేయకుండా హైకోర్టు, సుప్రీంకోర్టు కేసులంటూ బీసీలను మోసం చేస్తోందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండటానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే కారణమన్నారు. అన్ని రాష్ట్రాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు బీసీల ఓట్లు కావాలే తప్పా బీసీలపై ప్రేమలేదని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

నేడు శంకర్‌పల్లిలో పథ సంచలన్

శంకర్‌పల్లి: ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఆదివారం పట్టణంలో పథ సంచలన్ కార్యక్రమం నిర్వహిస్తున్న శంకర్‌పల్లి శాఖ వారు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. డీఎంఆర్ గార్డెన్ నుంచి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా తిరుగుతూ మళ్లీ డీఎంఆర్ గార్డెన్స్ వద్దనే ముగింపు ఉంటుందని స్పష్టం చేశారు. పట్టణం, మండలంలోని అన్ని గ్రామాల స్వయం సేవకులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎంపీడీఓ విశ్వప్రసాద్



ఎంపీఓ డానియల్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపీడీఓ విశ్వప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు

తాండూరు రూరల్: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవచేస్తే గుర్తింపు వస్తోందని తాండూరు మండల ఎంపీడీఓ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. కోట్‌పల్లి ఎంపీఓ డానియల్‌ను ప్రభుత్వం తాండూరుకు బదిలీ చేసింది. శనివారం తాండూరు ఎంపీడీఓ కార్యాలయంలో డానియల్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ.. పల్లెల్లో ప్రతి రోజు ప్రజలకు అందు బాటులో ఉండాలన్నారు. ప్రస్తుతం సర్పంచులు లేకపోవడంతో కార్యదర్శులే ప్రజల అవసరాలను తీర్చాలని చెప్పారు. ప్రతి సమస్యను పరిష్కరించేవిధంగా కృషి చేయాలన్నారు. ఇన్‌చార్జి ఎంపీఓ వీరన్న నుంచి డానియల్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతన ఎంపీఓకు కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి, పూలమాల వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంపదను కొల్లగొడుతున్నారు

సీఐటీయూ ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి

పరిగి: దేశ సంపదను ప్రధాని నరేంద్రమోదీ కొల్లగొట్టి, పెట్టుబడిదారులకు దారదత్తం చేస్తున్నారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో సీఐటీయూ నాలుగో మహాసభ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ 11 ఏళ్ల పాలనలో దేశ ప్రజలకు చేసిందేమిలేదన్నారు. వారి పాలనలో కార్మికచట్టాలకు, లేబర్ కోడ్‌లకు ప్రమాదం ఏర్పడిందన్నారు. పేదలకు అందాల్సిన కనీస సౌకర్యాలు అందడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశంలో నిత్యావసర సరకుల ధరలు పెంచి పేదోడిపై భారాన్ని కేంద్రం మోపుతుందన్నారు. కేంద్రం కార్మికులకు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు మహిపాల్, రామక్రిష్ణ, శ్రీనివాస్, చంద్రయ్య, నర్సమ్మ, మంగమ్మ, అమృత, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో అలరిస్తున్న తెలంగాణ బోనం



తెలంగాణ బోనం ప్రదర్శనలో కళాకారులు

ఆకట్టుకుంటున్న జానపద కళ



జానపద కళాబృందం

బొంరాస్‌పేట: అయోధ్య యోగ్‌లో నిర్వహిస్తున్న 'దీపోత్సవం–2025'లో తెలంగాణ జానపద కళా ప్రదర్శనలు అలరిస్తున్నాయి. మాస్టర్ ఆర్.ప్రకాశ్ ఆధ్వర్యంలో తెలంగాణ జానపదకళా ప్రదర్శన, 'బోనాల ఉత్సవం' ఎంతగానో ఆకట్టుకొంటున్నట్లు తెలిపారు. రెండు రోజులుగా సరయూ నది వద్ద వేదిక ప్రదర్శన, సాకేత్ మహావిద్యాలయ్ నుంచి జరిగిన రథయాత్రలో కళాప్రదర్శన నిర్వహించినట్లు చెప్పారు. కళాబృందం సభ్యులు కృష్ణయ్య, రమేశ్‌మాస్టర్, పెంటప్ప, మాణిక్యం, మనీషా యాదవ్, చిన్నారి, శ్రావణి, అనూష, బుగ్గేష్, సిద్ధు, నిఖిల్ యాదవ్, బ్రహ్మేంద్ర తదితరులు ఉన్నారని పేర్కొన్నారు.